నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
9 అక్టోబర్ 2024
పేజీలు 8

**మిస్ ఏఐ కెంజాలేలి**

ప్రపంచంలోనే తొలిసారి జూలై 9న నిర్వహించిన 'మిస్ ఏఐ' పోటీల్లో మొరాకోకు చెందిన కెంజా లేలి విజేతగా నిలిచింది. 1500 కంప్యూటర్ మాడిఫైడ్ మోడళ్లను వెనక్కి నెట్టి వర్చువల్ అందాల పోటీలో కిరీటాన్ని అందుకుంది. విజేతకు 20 వేల డాలర్ల ప్రైజ్‌మనీ దక్కింది. లేలికి ఇన్‌స్టాగ్రామ్‌లో 1.9 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఫుడ్, కల్చర్, ట్రావెల్, ఫ్యాషన్, బ్యూటీ వంటి వాటిపై వీడి యోలు చేస్తుంది. లేలిని ఫోనిక్స్ ఏఐ సీఈవో మెరియం బెస్సా సృష్టించారు.

# వ్యవసాయం కోసం హెచ్‌వైవీ విత్తనాలకు ఏది అవసరం?

గ్రూప్స్ ప్రత్యేకం
ఎకానమీ



**1. కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ. హరిత విప్లవం అనేది అధిక దిగుబడి నిచ్చే వివిధ రకాల విత్తనాలను ఉపయోగించడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తిలో భారీ పెరుగుదలను సూచించింది
బి. హరిత విప్లవం చిన్న, ధనిక రైతులకు మేలు చేసింది
1) ఎ 2) బి
3) ఎ, బి 4) ఏదీకాదు

**2. దేశంలో హరిత విప్లవం నేపథ్యంలో కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ. అధిక దిగుబడినిచ్చే వివిధ రకాల (హెచ్‌వైవీ) విత్తనాలను ఉపయోగించడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తిలో అధిక పెరుగుదలను ఇది సూచిస్తుంది
బి. ఈ విత్తనాల వినియోగానికి సరైన మోతాదులో ఎరువులు, పురుగు మందుల వాడకంతో పాటు సక్రమంగా నీటి సరఫరా అవసరం
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**3. జాతీయ గ్రామీణ వ్యవసాయాభివృద్ధి బ్యాంక్ (నాబార్డ్)కు సంబంధించి సరైనవి?**
ఎ. నాబార్డ్‌ను 1972లో స్థాపించారు
బి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పాల్గొన్న అన్ని సంస్థల కార్యకలాపాలను సమన్వయం చేయడానికి ఒక అపెక్స్ బాడీగా నాబార్డ్‌ను ఏర్పాటు చేశారు
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**4. హరిత విప్లవ మొదటి దశ సుమారుగా?**
1) 1950 మధ్య నుంచి 1960 మధ్య వరకు
2) 1960 మధ్య నుంచి 1970 మధ్య వరకు
3) 1970 మధ్య నుంచి 1980 మధ్య వరకు
4) 1980 మధ్య నుంచి 1990 మధ్య వరకు

**5. కింది వాటిలో దేశంలో హరిత విప్లవం వల్ల ప్రయోజనం కానిది ఏది?**
1) ఆహార ధాన్యాల ఉత్పత్తిలో తగ్గుదల
2) రైతుల ఆదాయ పెంపు
3) పరిశ్రమ వృద్ధి
4) దిగుమతులపై తక్కువ ఆధారపడటం

**6. 2016-17 తెలంగాణ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక ప్రకారం తెలంగాణ రాష్ట్ర జనాభాలో 55.49 శాతం మంది తమ జీవనోపాధి కోసం దేనిపై ఆధారపడి ఉన్నారు?**
1) ఉత్పత్తి, అనుబంధ రంగాలు
2) సమాచార సాంకేతికత క్రియాశీల సేవలు
3) వ్యవసాయం, అనుబంధ రంగాలు
4) రవాణా, అనుబంధ రంగాలు

**7. తెలంగాణ ప్రభుత్వ 'తెలంగాణ సోషియో ఎకనామిక్ ఔట్‌లుక్-2024' ప్రకారం జిల్లా మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో అత్యధిక శాతం అటవీ విస్తీర్ణం వాటాను కింది వాటిలో ఏ జిల్లా కలిగి ఉంది?**
1) నాగర్ కర్నూలు
2) కుమ్రం భీం
3) భద్రాద్రి కొత్తగూడెం 4) ములుగు

**8. వ్యవసాయ రసాయనాల ప్రభావాలకు సంబంధించి కింది వాటిలో సరైనది ఏది?**
ఎ. పంట ఉత్పత్తిని పెంపొందించడానికి అసేంద్రియ ఎరువులు, పురుగు మందుల వాడకం అనేక రెట్లు పెరిగింది
బి. ఇవి నేల పర్యావరణ వ్యవస్థలోని లక్ష్యం చేయని జీవులకు కూడా విషపూరితమైనవి
1) ఎ 2) బి 3) ఎ, బి 4) ఏదీకాదు

**9. కింది వాటిలో గ్రామీణ రుణ సంస్థాగత మూలం ఏది?**
1) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
2) భూస్వాములు 3) వర్తకులు
4) వడ్డీ వ్యాపారులు

**10. కింది పదాలు, వాటి ఔచిత్యాలను జతపర్చండి?**

| | |
|---|---|
| ఎ. హరిత విప్లవం | 1. వ్యవసాయ ఉత్పత్తిని గణనీయంగా పెంచిన కొత్త వ్యవసాయ సాంకేతికత |
| బి. హెచ్‌వైవీ విత్తనాలు | 2. అవి రసాయన ఎరువులపై పెద్దగా ఆధారపడటం లేదు |
| సి. జన్యుపరంగా మార్పు చేసిన విత్తనాలు | 3. అవి అధిక మొత్తంలో ఎరువులను తట్టుకోగలవు |

1) ఎ-1, బి-2, సి-3 2) ఎ-1, బి-3, సి-2
3) ఎ-2, బి-1, సి-3 4) ఎ-3, బి-2, సి-1

**11. వ్యవసాయం కోసం హెచ్‌వైవీ (హై యీల్డింగ్ వెరైటీస్) విత్తనాలకు కింది వాటిలో ఏది అవసరం?**
ఎ. ఎరువులు
బి. పురుగు మందులు
సి. క్రమం తప్పని నీటి సరఫరా
1) ఎ, బి 2) బి, సి
3) ఎ, సి 4) ఎ, బి, సి

**12. హరిత విప్లవం సాంకేతికత దేని ప్యాకేజీలో వచ్చింది?**
1) హెచ్‌వైవీ విత్తనాలు, నీటి పారుదల
2) హెచ్‌వైవీ విత్తనాలు, ఎరువులు
3) ఎరువులు, నీటిపారుదల
4) హెచ్‌వైవీ విత్తనాలు, ఎరువులు, నీటిపారుదల

**13. కింది వాటిలో రబీ పంట ఏది?**
1) పత్తి 2) వేరు శనగ
3) ఆవాలు 4) కర్బూజ

**14. ప్రారంభంలో నూతన వ్యవసాయ వ్యూహం (హరిత విప్లవం) ప్రధానంగా దేనికి పరిమితం చేశారు?**
1) మొక్కజొన్న, గోధుమ
2) మొక్కజొన్న, వరి
3) గోధుమ, వరి
4) మొక్కజొన్న, ఆవాలు

**15. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ....**
1) జాతీయ బ్యాంకుకు అనుబంధ సంస్థ
2) అన్ని వాణిజ్య బ్యాంకుల మాదిరిగానే ప్రజల రుణ అవసరాలను తీరుస్తుంది
3) దేశంలోని అన్ని ప్రాంతాల్లో దీని శాఖలు తెరిచారు
4) వ్యవహార సాధ్యత (ఆపరేషనల్ వయబిలిటీ) విషయంలో మెరుగైన ఫలితాలు సాధించాయి

**16. దేశంలో మూడో దశ వ్యవసాయాభివృద్ధి ప్రధాన లక్షణం?**
1) భూ కమతాల పటిష్టీకరణ
2) హెచ్‌వైవీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశ పెట్టడం
3) కనీస మద్దతు ధర, కొనుగోలు లావాదేవీల ఆధారంగా ధర విధానం
4) పంట ఉత్పత్తికి మెరుగైన సాంకేతిక పరిజ్ఞానం

**17. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)ను ఎవరు నిర్ణయిస్తారు?**
1) వ్యవసాయ మంత్రిత్వ శాఖ
2) వ్యవసాయ వ్యయం, ధరల కమిషన్
3) రైతు సహకార సంఘాలు
4) ఏదీకాదు

**18. కింది వాటిలో ఏది వ్యవసాయ పునర్ కార్యాచరణ ప్రణాళికలో అంశం కాదు?**
1) వ్యవసాయం, అనుబంధ రంగాల్లో పెట్టుబడుల ఏర్పాటుకు ప్రోత్సాహం ఇవ్వడం
2) భూ సారాన్ని పెంపొందించడం
3) నీటి పారుదల, డిమాండ్ నిర్వహణలను ప్రోత్సహించడం
4) రుణ, బీమా సదుపాయాలను కలిగించడం

**19. నాబార్డుకు సంబంధించి సరికానిది?**
1) ఇది ఒక శిఖరాగ్ర, పునర్ పెట్టుబడి (రీ ఫైనాన్స్) సంస్థ
2) అవసరమైన రైతులకు నేరుగా స్వల్పకాలిక రుణాలను సమకూర్చదు
3) సహకార రుణ సంఘాల మూలధనాన్ని పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు వీలు కలిగిస్తూ దీర్ఘకాలిక రుణాలను అందిస్తుంది
4) ఆఆర్‌బీలు, సహకార బ్యాంకులు, ప్రాథమిక సహకార సంఘాల తనిఖీ బాధ్యత దీనికి ఉంది

**20. 1982లో ఏఆర్‌డీసీ ని దేనిలో కలిపారు?**
1) ఆర్‌బీఐ 2) నాబార్డ్
3) ఎగ్జిమ్ బ్యాంక్ 4) ఎన్ఆర్‌డీసీ

**21. ఏ రకం ఎరువులపై ప్రభుత్వం అత్యధిక రాయితీ ఇస్తుంది?**
1) యూరియా 2) ఫాస్ఫేట్
3) పొటాష్ 4) నైట్రేట్

**22. దేశంలో హరిత విప్లవానికి ఆర్థిక, సాంకేతిక సహాయం అందించిన అంతర్జాతీయ సంస్థ ఏది?**
1) అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్)
2) ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం (యూఎన్‌డీపీ)
3) ఆహార, వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏవో)
4) ప్రపంచ బ్యాంక్

**23. దేశంలో వ్యవసాయం, మౌలిక సదుపాయాలకు సంబంధించి కింది ప్రకటనల్లో సరైనది?**
ప్రకటన-1: భారత్ ప్రధానంగా వ్యవసాయ దేశం. ఇందులో అత్యధిక జనాభా వ్యవసాయం ప్రధాన వృత్తిగా ఉంది
ప్రకటన-2: రవాణా, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌ల వంటి మౌలిక సదుపాయాలు వ్యవసాయాభివృద్ధికి, ఆర్థిక వృద్ధిని పెంచడానికి సహాయపడవు
1) రెండు ప్రకటనలు సరైనవి
2) రెండు ప్రకటనలు సరికావు
3) ప్రకటన-1 సరైనది
4) ప్రకటన-2 సరైనది

**24. దేశంలో హరిత విప్లవానికి సంబంధించి కింది సంఘటనలను కాలానుక్రమానుసారం అమర్చండి?**
ఎ. మెక్సికో నుంచి అధిక దిగుబడినిచ్చే వ్యాధి నిరోధకత కలిగిన గోధుమ వంగడం పరిచయం
బి. నేషనల్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ ప్రాజెక్ట్ (ఎన్ఏఈపీ) ప్రారంభం
సి. నార్మన్ బోర్లాగ్ భారతదేశాన్ని సందర్శించారు
డి. ఇంటెన్సివ్ అగ్రికల్చర్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ (ఐఏడీపీ) అమలు
1) బి, సి, ఎ, డి
2) బి, డి, సి, ఎ
3) డి, సి, ఎ, బి
4) ఎ, బి, సి, డి

**25. భారత ఆహార సంస్థ (ఎఫ్‌సీఐ) ద్వారా రాష్ట్రాల ఆహార ధాన్యాల సేకరణ అవరోహణ క్రమంలో అమర్చండి?**
ఎ. తెలంగాణ బి. పంజాబ్
సి. ఏపీ డి. ఒడిశా
1) ఎ, బి, సి, డి 2) సి, బి, ఎ, డి
3) బి, ఎ, సి, డి 4) డి, బి, ఎ, సి

**26. వైద్యనాథన్ కమిటీ అధ్యయనం చేసిన అంశం?**
1) ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు
2) ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు
3) గమన నిర్దేశిక బ్యాంక్ పథకం (లీడ్ బ్యాంక్ స్కీమ్)
4) గ్రామీణ బ్యాంకులు

**27. ఈ-నామ్ (జాతీయ వ్యవసాయ మార్కెట్) అనేది పాన్-ఇండియా ట్రేడింగ్ పోర్టల్ ఇది ....**
ఎ. రైతులు తమ ఉత్పత్తులకు మంచి లాభదాయకమైన ధరలను పొందడానికి వీలు కల్పిస్తుంది
బి. వ్యవసాయ వస్తువుల ఆన్‌లైన్ ట్రేడింగ్‌ను సులభతరం చేస్తుంది
సి. వ్యవసాయోత్పత్తుల కోసం 'ఒక దేశం ఒక మార్కెట్' భావనను అభివృద్ధి చేస్తుంది
1) ఎ, బి, సి 2) ఎ
3) బి 4) ఎ, బి

**28. ఎంజీఎన్ఆర్ఈజీఏ అమలుకు కింది వాటిలో ఏ మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది?**
1) ఆర్థిక మంత్రిత్వ శాఖ
2) హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ
3) గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ
4) ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ

**29. దేశంలో రాష్ట్ర విత్త సంస్థలు సహాయం చేసేది ముఖ్యంగా వేటి అభివృద్ధికి?**
1) పత్తి పరిశ్రమ
2) భారీ పరిశ్రమలు
3) చిన్న, మధ్య తరహా పరిశ్రమలు
4) వ్యవసాయ క్షేత్రాలు

**30. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల (ఆర్ఆర్‌బీ) ప్రధాన లక్ష్యం కింది ఎవరికి రుణాన్ని అందించడం?**
ఎ. వ్యవసాయ కూలీలు
బి. సన్నకారు (మార్జినల్) రైతులు
సి. చిన్న తరహా వ్యవస్థాపకులు
డి. చిన్న (స్మాల్) రైతులు
1) ఎ, బి, డి 2) ఎ, సి
3) ఎ, బి, సి, డి 4) బి, డి

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1-3, | 2-3, | 3-2, | 4-2, |
| 5-1, | 6-3, | 7-4, | 8-3, |
| 9-1, | 10-2, | 11-4, | 12-4, |
| 13-3, | 14-3, | 15-1, | 16-3, |
| 17-2, | 18-1, | 19-4, | 20-2, |
| 21-1, | 22-3, | 23-3, | 24-3, |
| 25-3, | 26-1, | 27-1, | 28-3, |
| 29-3, | 30-3. | | |

పన్నాల
శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ
9866709280
హైదరాబాద్

